# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 62 | విశాఖపట్నం | 2-12-2025 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 62 | VISAKHAPATNAM | 2-12-2025 TUESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## W.P 4982/2025

# డిడి ధనుంజయరావుపై కేసు వేస్తే డిడియే కౌంటర్ వేస్తాడా? ఇది ఎక్కడి విడ్డూరమో

## తవ్వేకొలది బయటపడుతున్న ధనుంజయుడు అవినీతి, అక్రమాల లీలలు



- గౌరవ హైకోర్టు 72 పోస్టుల్లో, 21 పోస్టులు ఆపమని చెప్పినప్పుడు ఏం చేశారు కమిషనర్!
- కమిషనర్ సిగ్నేచర్ లేకుండా డిడి ధనుంజయ రావు ఎట్లా హైకోర్టుకి తప్పుడు నివేదక ఇచ్చారు
- 2024-డిసెంబర్ 2025 జనవరి నెలలో 72 పోస్టులు ఏలా ఇచ్చారు
- ఫిబ్రవరి 25 సంవత్సరంలో డాక్టర్లు కోర్టులో పిల్ వేస్తే బయటికి రాకుండా ఎట్లా నొక్కుపెట్టారు
- కోర్టులో బెంచ్ మీదకు రానీయకుండా ఎందుకు డిడి ధనుంజయ్‌రావు అడ్డుపడుతున్నాడు?
- డాక్టర్ రఘు ప్రతివారం కోర్టుకు వెళ్లి బెంచ్ మీదకి రానీయకుండా మేనేజ్ చేయడం వాస్తవం కదా!
- పది నెలల నుండి కౌంటర్ ఫైల్ వేయకుండా ఎందుకు ఆపుతున్నాడు డిడి
- తప్పు చేసిన వాడు డిడి ధనుంజయ్ రావు కాబట్టి కౌంటర్ ఫైల్ వేయకుండా ఆపగలిగాడు ఇదే వాస్తవమే కదా
- డాక్టర్ రఘు 72 మంది డాక్టర్లు నియమకాల్లో, ఆ టైములో జాయిన్ అయ్యాడు కాబట్టి బెంచ్ మీదకి రానికుండా మేనేజ్ చేస్తున్నాడు అంటా కదా
- ఆర్థిక శాఖని, గవర్నమెంట్‌ని మోసం చేసిన డిడి ధనుంజయుడు 72 పోస్టులు ఎలా ఇచ్చాడు అనేది లక్ష డాలర్ల ప్రశ్న
- డాక్టర్ రఘు ఉచితంగా ఉద్యోగం పొందిండి కేవలం బినామీగా మారి డబ్బులు వసూలు చేయటానికే అని పలువురు చెబుతుందని నిజమే కదా..
- 72 మంది డాక్టర్ నియమకాల్లో కౌంటర్ ఫైల్ వేయకుండా గవర్నమెంట్ ఎందుకు అడ్డుకుంటుంది? దీనికి సమాధానం చెప్పాల్సిందే కమిషనర్ కదా..

(పతాకం మేజర్ న్యూస్)

ఆయుష్ శాఖలో అవినీతి అక్రమాలు షరా మామూలే అనుకుంటే దానికన్నా దారుణమైనటువంటి దాష్టికాలు పతాకం న్యూస్ నిఘా నీడలో భయంకరమైన నిజాలు ఒకపక్క కోర్టును తప్పుదోవ పట్టించి, గవర్నమెంట్‌ను నిండా ముంచి, 72 మంది డాక్టర్లు భవిష్యత్తు ఏమిటో తెలియని అయోమయస్థితికి తీసుకెళ్లారనడానికి ఒక డిడి ధనుంజయ్ రావు బినామీగా డాక్టర్‌కు రఘు అవి దారుణమైన తప్పులు తెలిసి కూడా భయంకరమైన నిజాలు పతాకం న్యూస్ నిఘా నీడలో నిర్భయంగా రాస్తుంది.. రాసి చూపించింది...అదేంటో చదువుకుందాం.. బాహ్య ప్రపంచానికి చూపిద్దాం, పంపిద్దాం.

**గౌరవ హైకోర్టు 21 పోస్టుల్ని పక్కన పెట్టమంటే** ఈ విషయంపై, కోర్టుకి కమిషనర్ ఇవ్వవలసినటువంటి ఫైల్‌ను కమిషనర్ లేని టైంలో కమిషనర్ కి తెలియకుండా డిడి ధనుంజయ రావు కోర్టును తప్పుదోవ పట్టించి తప్పుడు నివేదిక ఇచ్చాడు కాబట్టి ఈ విషయం కోర్టు అది నిజమే అనుకోని స్వయంగా ప్రభుత్వం నివేదిక ఇచ్చింది కదా.. వాస్తవమే కదా అని కోర్టు సరే అన్నది అంట,. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థికశాఖను, కోర్టును మోసం చేసి 72 పోస్టులను 2024 డిసెంబర్‌లో ఇచ్చేసారంట మన ధనుంజయ రావు...

**2025 ఫిబ్రవరి నెలలో 21 పోస్టులు ఆపమని గౌరవ కోర్టు చెబితే** దానిని ఆపకుండా ఏ విధంగా 72 పోస్టులు ఇచ్చారని డాక్టర్లు కోర్టులో పిల్ వేశారు. ఆ కేసు యొక్క నెంబరే W.P 4982/2025. దీనిమీద డిడి ధనుంజయరావు 10నెలలు గడుస్తున్న ఇప్పటికీ బెంచ్ మీదకి రానీయకుండా అడ్డు తగులుతూ (మేనేజ్ చేస్తూ) కౌంటర్ కూడా వేయకుండా డిడి ధనుంజయ రావు తో పాటు ఆయన బినామీగా ఉన్నా డాక్టర్ రఘు కూడా మేనేజ్ చేయడంలో భాగం వాస్తవం కాదా!! డాక్టర్ రఘు ప్రతివారం కోర్టుకెళ్లడం నిజం కాదా. 21 పోస్టులతో కలిపి మొత్తం 72 పోస్టులు ఇచ్చేయడం నిజం కాదా. డాక్టర్ రఘు ఈ వ్యవహారం నడిపించినందుకు గాను ఉద్యోగం తీసుకోవడం వాస్తవమే కదా.. మిగతా డాక్టర్లు ,ఎంతో డబ్బు సమీకరించడం నిజమే కదా.

**మంత్రి లోకేష్ మరియు హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్‌కు** తెలుగు జర్నలిస్టు ఫోరం(టీజెఫ్) ఆధ్వర్యంలో ఇచ్చిన ఫిర్యాదుల్ని బయటికి రానీయకుండా ఆపింది నిజం కాదా. డిడి ధనుంజయ రావు ఇదే విషయంపై మంత్రుల్ని, పిఎలను కలిసి బినామీగా ఉన్న డాక్టర్ రఘు బృందం వేడుకోవడం నిజం కాదా. ఫిర్యాదులన్నీ ఆపమని చెప్పడం వాస్తవం కాదా ఈ విషయం ఒక్కరోజు రెండు రోజులు ఆపుతారు..,తరువాత అయిన కమిషనర్ మరియు హెల్త్ సెక్రటరీ కి తెలియకుండా ఆపుతాము అనుకుంటే పప్పులో కాలేసినట్టే. డిడి ధనుంజయ రావు చేసిన అగత్యాలు ప్రభుత్వానికి మరియు ఆయుష్ శాఖకి క్లర్కు స్థాయి నుంచి డిడి వరకు అన్ని విధాలుగా మోసం చేసిన ఘనుడు ధనుంజయ్ రావే . ఎట్టి పరిస్థితుల్లోనైనా నిజం ఎప్పుడూ దాగదు కాబట్టి ఈరోజుకి అయిన డిడి ధనుంజయ్ రావు పై ఎంక్వయిరీ చేసి ఆలోచనలో ఉన్నది కాబట్టి వెంటనే డి డి పదవి నుంచి తప్పించి ముందుకు వేళ్లాలని టీజేఎఫ్ కోరుతుంది.

**మంత్రి లోకేష్ కి టీజెఫ్ ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టంగా డిడి ధనుంజయరావు పై ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు జారీ చేసిన మంత్రి** దాని నిమిత్తము ఆ ఎంక్వైరీ స్వయంగా డిడి ధనుంజయ్ రావు బెస్ట్ ఫ్రెండ్ మరియు ఆయుష్ కాలేజీలో ప్రిన్సిపల్ గా పని చేసిన(ఇప్పుడు ఏడి ఆయుర్వేద) అనుచర గణం అధికారితో మరియు ఈ కుట్రలో భాగస్వామి, ఎంతో లబ్ధి పొందిన **సక్లేస్**తో ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు జారీ చేయిస్తే( ఈ ఆఫీస్ నెంబర్ 2429442) 4నెలలు గడిచినా కూడా తరువాత ఏలా సాధ్యమవుతుంది కమిషనర్ గారు, హెల్త్ సెక్రటరీ గారు చిత్తశుద్ధితో ఆలోచించాలి.

# సూపర్ సిక్స్ హామీలను సక్సెస్ చేశాం: చంద్రబాబు



**ఏలూరు, పతాకం న్యూస్:** గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను నగదును అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామని అన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఆ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది అని కొనియాడారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించామని అలానే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే అవి అసాధ్యమన్నారని కానీ ఇవాళ సూపర్ సిక్స్‌ని సూపర్ సక్సెస్ చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదని తెలిపారు. 5 ఏళ్లలో లక్షా 65 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నామని, ఆ పింఛన్లలో 59 శాతం మహిళలకే అందిస్తున్నామని వివరించారు. ఒకప్పుడు ఒక నెల తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు కానీ ఇప్పుడు 2, 3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించామని అన్నారు. అలానే ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామన్నారు.

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# డిజిటల్ విద్య

పెరుగుతున్న డిజిటల్ యుగంలో, మారుతున్న ఆధునిక జీవితంలో కంప్యూటర్ అక్షరాస్యత పోషించే పాత్ర కీలకమైనది. 'జ్ఞానం ఒక శక్తి' అంటారు ఫ్రాన్సిస్ బేకన్. ఈ శక్తి ప్రస్తుతం డిజిటల్ రూపంలో మన ముందుకొచ్చింది. ఇకపై కంప్యూటర్ పరిజ్ఞానం పొందడం ఒక ప్రాథమిక అవసరం. 'చావు లేని చదువు చదువవలయు/ చదువులేక కోటిజనులు సచ్చిరిగదా!' అంటాడు వేమన. ప్రాథమిక విద్యలో సాంకేతికతను ఏకీకృతం చేయడం సర్వ వ్యాప్తమైంది. ఏఐ సాంకేతికత కంప్యూటర్ అక్షరాస్యత ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకొచ్చింది. 'డిజిటల్ టెక్నాలజీ.. సమాజంలో సమాన అవకాశాలను సృష్టించే మార్గం. దాన్ని అందరికీ చేరవేయగలిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుంది' అంటారు అబ్దుల్ కలాం. ఈ డిజిటల్ యుగంలో చదవడం, రాయడం మాత్రమే సాక్షరత కాదు. కంప్యూటర్, ఇంటర్నెట్, ఆన్‌లైన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే నిజమైన డిజిటల్ అక్షరాస్యత. ఇది ఉద్యోగాలు, ఆర్థిక లావాదేవీలు, సామాజిక సమానతకు తోడ్పడుతుంది. ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యతా దినోత్సవాన్ని ప్రతి ఏడాది డిసెంబర్ 2న జరుపుకుంటారు. కంప్యూటర్ విద్యను ప్రోత్సహించడం, వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో కంప్యూటర్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేయడం దీని ముఖ్యోద్దేశం. డిజిటల్ నైపుణ్యాలు వున్నవారికీ, లేనివారికీ మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. కంప్యూటర్ అక్షరాస్యత అనేది కేవలం కంప్యూటర్‌ని ఎలా ఆపరేట్ చేయాలనే విషయాన్ని తెలుసుకోవడం మాత్రమే కాదు, సమాచారాన్ని పొందడం, ఇతరులతో అనుసంధానం కావడంతో పాటు స్వయం సాధికారత సాధనకు ఉపయోగపడుతుంది. ప్రపంచీకరణ తర్వాత ఉద్యోగ మార్కెట్ విస్తృతంగా అభివృద్ధి చెందడంతో ప్రతి రంగంలోనూ సాంకేతిక నైపుణ్యం తప్పనిసరైంది. ప్రాథమిక గృహ, ఉద్యోగ అవసరాల నుంచి సంక్లిష్టమైన ప్రోగ్రామింగ్ భాషల వరకూ వివిధ అంశాలపై పట్టున్నవారినే ఆయా సంస్థలు కోరుకుంటున్నాయి. 'ఏఐ, ఆటోమేషన్, డేటా సైన్స్ వంటి పరిశ్రమలను పునర్నిర్వచించినప్పుడుఞ% కంప్యూటర్ అక్షరాస్యతలో దృఢమైన పునాది ఇకపై ఐచ్ఛికం కాదుఞ% అత్యంత అవసరం' అంటున్నారు కంప్యూటర్ నిపుణులు. ప్రపంచంలోనే అతి పెద్ద యువజన జనాభా కలిగిన దేశం, భారత్. కానీ, 2020-21 లెక్కల ప్రకారంఞ% 15 ఏళ్లు పైబడినవారిలో కేవలం 24.7 శాతం మాత్రమే కంప్యూటర్ అక్షరాస్యులు. గ్రామీణ ప్రాంతంలో 18.1 శాతం కాగా, పట్టణాల్లో 39.6 శాతం. ఈ గణాంకాలు మనకో హెచ్చరిక. అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో వున్న కేరళ, ఈ ఏడాది ఆగస్టు నాటికి 'డిజి కేరళం' కార్యక్రమం ద్వారా 100 శాతం డిజిటల్ అక్షరాస్యతను సాధించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. కాగా, ఏపీలో కంప్యూటర్ అక్షరాస్యత 25 శాతం మాత్రమే వుండటం గమనార్హం. ఈ విషయం దేశం మొత్తానికి డిజిటల్ అక్షరాస్యతను అందించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది.

'భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తుంది' అని గాంధీజీ అన్నట్టుగా.. గ్రామ స్థాయి నుంచి డిజిటల్ అక్షరాస్యత పెంచకపోతే అభివృద్ధి సగంలోనే ఆగిపోతుంది. సాంకేతిక విజ్ఞానంలో ప్రపంచంతో పోటీ పడాలంటే, కంప్యూటర్ అక్షరాస్యతను విద్యలో, సామాజిక జీవనంలో భాగం చేసుకోవాలి. గ్రామస్థాయి నుంచి డిజిటల్ విద్యకు ప్రాముఖ్యతనివ్వడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలి. లింగవివక్ష లేకుండా అందరికీ సాధారణ అక్షరాస్యతతో పాటు, కంప్యూటర్ అక్షరాస్యత అందించడంపై దృష్టి సారించాలి. తద్వారా సాంకేతిక పురోగతి నుంచి ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. భారత ప్రభుత్వం రూపొందించిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంఞ% ప్రకటనలకే పరిమితం కాకుండా, డిజిటల్ సాధికారతను మరింత ముందుకు తీసుకెళ్లాలి. జ్ఞానం లేకుండా స్వేచ్ఛ లేదు, స్వేచ్ఛ లేకుండా అభివృద్ధి లేదు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం కంప్యూటర్ అక్షరాస్యులుగా మారినప్పుడే 'డిజిటల్ ఇండియా' కల సాకారమౌతుంది. 'ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య' అంటారు నెల్సన్ మండేలా. ఈ విద్య ఇప్పుడు డిజిటల్ రూపంలో మనకు ఎంతో అవసరం.

## వైసీపీ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌కు కూటమి ప్రభుత్వం ఊరట




**అమరావతి, పతాకం న్యూస్:** వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన అనంతపురం జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ కు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించింది. ప్రకాశ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం ఎస్పి జగదీశ్‌ను కలిశారు. ఏఆర్ కానిస్టేబుల్‌గా ప్రకాశ్ విధుల్లో చేరారు. దీంతో కూటమి ప్రభుత్వానికి, డీజీపీకి ప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లిలో పర్యటించారు. ఆ సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ అనంతపురంలో ఆమరణ దీక్ష చేశారు. 70 వేల మంది పోలీసులకు బకాయిలు చెల్లించాలని సీఎం సార్ ప్లీజ్ అంటూ ప్లకార్డులను ప్రదర్శించి నిరసన చేపట్టడంతో ప్రకాశ్‌ను విధుల నుంచి తొలగించారు. మళ్లీ ఇన్నాళ్లికి ఆయన్ను విధుల్లోకి తీసుకున్నారు.

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు



**తిరుపతి, పతాకం న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హోటళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హోటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హోటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హోటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హోటళ్లకు చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హోటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

## జీపీఎస్ స్పూఫింగ్‌పై సమాధానమిచ్చిన రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఢిల్లీ విమానాశ్రయంలో జీపీఎస్ స్పూఫింగ్‌పై వైసీపీ ఎంపీ నిరంజన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. ఇటీవల ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో జీపీఎస్ స్పూఫింగ్ జరిగిందని ఫ్లైట్స్ రిపోర్ట్స్ వచ్చాయని.. కంటెంజెన్సీ ప్రొసీజర్స్ ద్వారా ఈ పరిస్థితిని అధిగమించాయని తెలిపారు. జీపీఎస్ స్పూఫింగ్‌తో విమానాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. సంప్రదాయ నావిగేషన్ సహాయంతో రన్‌వేను ఆపరేట్ చేశారని వివరించారు. కోల్‌కతా, అమృత్‌సర్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు చెన్నైలలో కూడా జీపీఎస్ స్పూఫింగ్ జరిగినట్లు రిపోర్ట్స్ వచ్చాయని గుర్తుచేశారు. గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ ఉపయోగించి గ్రౌండ్ బేస్ నావిగేషన్ ఉపయోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. విమానాల రంగంలో మాల్వేర్ ద్వారా సైబర్ దాడులు జరుగుతున్నాయని.. అడ్వాన్స్‌డ్ సైబర్ సెక్యూరిటీ ద్వారా ఈ దాడులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు రక్షణాత్మక విధానాల ద్వారా సైబర్ దాడులను అధిగమిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## డీఎస్సీ 2025 టీచర్లకు జీతాలు చెల్లించరా?: విజయ్ భాస్కర్

**అనంతపురం, పతాకం న్యూస్:** డి ఎస్సీ 2025 ద్వారా ఎంపికైన టీచర్లకు రెండు నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించకుండా విద్యాశాఖ అధికారులు ఆలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విమర్శించారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 2025 డి ఎస్సీ టీచర్లు అక్టోబర్ 3 న విధుల్లోకి చేరి ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించక పోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సంబందిత టీచర్లు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈ టీచర్లలో చాలా మంది పంచాయతీరాజ్, రెవెన్యూ, అగ్రికల్చర్ లాంటి ఇతర శాఖల నుండి ఎంపిక కావడం జరిగిందని, ఈ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, ట్రెజరీ శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయం తో పనిచేస్తే టీచర్ల జీతాల సమస్య వెంటనే పరిష్కారం అవుతుందని అన్నారు. ఇతర శాఖ ల నుండి ఎంపికైన టీచర్లకు లాస్ట్ పే సర్టిఫికెట్, సర్వీస్ రిజిస్టర్ లు ఇవ్వకుండా, వారి డి డి ఓ లాగిన్ లో రిమూవ్ చేయకుండా అధికారులు ఆలసత్వం ప్రదర్శించడం వల్ల విద్యాశాఖ అధికారులు జీతాల బిల్లులు సమర్పించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

## పీఎం జన్మన్ బేస్‌మెంట్ బిల్లు పెండింగ్.. ఏడాది గడిచిన చెల్లింపులే లేవని దూరపాలెం గ్రామస్తుల ఆవేదన



**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలోని బూదరాళ్లు పంచాయతీ పరిధిలోగల దూరపాలెం గ్రామంలో పీఎం జన్మన్ గృహనిర్మాణ పథకం కింద గత సంవత్సరం పూర్తిచేసిన బేస్‌మెంట్‌కు సంబంధించి బిల్లులు ఇప్పటికీ రాకపోవడంతో మర్రి లక్ష్మి, సన్యాసిరావు,మర్రి చిన్నబ్బాయి,మర్రి బంగారి,రాజారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బేస్‌మెంట్ పూర్తయ్యి సంవత్సరం అయిందని,సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి పలుమార్లు విన్నవించిన బిల్లు మంజూరైందంటూ మాటలు మాత్రమే చెబుతున్నారు కానీ మా ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని తెలియజేసారు.మా తర్వాత బేస్‌మెంట్ చేసిన పలువురికి ఇప్పటికే డబ్బులు జమ అయ్యాయని,కానీ మేము ఎటువంటి లంచాలు ఇవ్వకపోవడం వల్ల మా బిల్లులు నిలిపివేశారా?అని పలువురు ప్రశ్నించారు. పీఎం జన్మన్ పథకం కోసం పాత ఇళ్లను కూల్చి కొత్త నిర్మాణాలు ప్రారంభించామని, అయితే బిల్లులు ఆలస్యమవడంతో ఇళ్లు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, వర్షాకాలంలోను,ఇప్పుడున్న చలికాలంలోను తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పంచాయతీ ఆఫీస్‌కు చెందిన హౌసింగ్ అసిస్టెంట్‌కి దూరపాలెం గ్రామం ఎక్కడుందో కూడా తెలియకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడ్డారు.కానుక అధికారులు దూరపాలెం గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న బేస్‌మెంట్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నారు.

## వక్ఫ్ వివరాల నమోదు గడువు పొడిగింపు పిటిషన్లలో జోక్యం చేసుకోలేం : సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఉమీద్ ఫోర్టల్‌తో 'వక్ఫ బై యూజర్' సహా వక్ఫ ఆస్తులను నమోదు చేసేందుకు గడువు పొడిగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పిటిషనర్లు సంబంధిత వక్ఫ ట్రిబ్యునల్‌ను సంప్రదించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అన్ని వక్ఫ ఆస్తులను జియో-ట్యాగింగ్ చేసిన తర్వాత డిజిటల్ జాబితాను రూపొందించడానికి జూన్ 6న కేంద్రం యునిఫైడ్ వక్ఫ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ (ఉమీద్) పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పోర్టల్ ఆదేశం ప్రకారం.. దేశవ్యాప్తంగా నమోదైన అన్ని వక్ఫ ఆస్తుల వివరాలను ఆరునెలల్లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి. పోర్టల్ లోపభూయిష్టంగా ఉందని, అప్‌లోడ్ చేసినపుడు వివరాలను నమోదు చేయడం లేదని పిటిషనర్లు వాదించారు. డిసెంబర్ 5తో గడువు ముగుస్తుందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకపోతే భారీ ఆస్తినష్టం జరుగుతుందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. వక్ఫ వివరాలను అప్‌లోడ్ చేసే సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించడం ద్వారా యునిఫైడ్ వక్ఫ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్, 1995లోని సెక్షన్ 3బి(1)ని తిరిగి రాయలేమని ధర్మాసనం పేర్కొంది. ఈ ప్రక్రియలో తిరిగి ఇబ్బందులు ఎదురైతే భవిష్యత్తులో సుప్రీంకోర్టులో దరఖాస్తు దాఖలు చేసుకునే స్వేచ్ఛను సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. ఏదైనా సమస్య ఎదురైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే స్వేచ్ఛ తమకు ఉందని జస్టిస్ దత్తా వ్యాఖ్యానించారు.

## టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను అడ్డుకున్న గిరిజనులు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** టిడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు సరుబుజ్జిలి మండలం వెన్నెల వలసలో గిరిజనుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యేను గిరిజనులు అడ్డుకున్నారు. ఆ ప్రాంతంలో థర్మల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టవద్దంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అయితే కొద్ది రోజుల క్రితం థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా వెన్నెలవలస నుంచి సరుబుజ్జిలి వరకూ గిరిజనులు ర్యాలీ నిర్వహించాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపైనే గిరిజనులు నిరసనలు చేపట్టారు. థర్మల్ ప్లాంట్ నిర్మాణం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని గిరిజనులు భావిస్తున్నారు. స్థానికుల జీవనోపాధి అయిన అడవులు, నీటి వనరులు, వ్యవసాయం ప్రభావితమవుతాయని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు.

# 'ఎయిడ్స్‌ను అంతం చేద్దాం' డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**అరకులోయ, పతాకం న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిసెంబర్ 1 సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరకు వ్యాలీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీని విజయవంతంగా నిర్వహించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి నివారణ, లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, జాగ్రత్తలపై విద్యార్థుల్లో మరియు సమాజంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని, "ఎయిడ్స్‌ను అంతం చేద్దాం %-% సమాజాన్ని కాపాడుకుందాం" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. కొండబాబు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి. సుందరిరాణి, ఎస్. రాజు, బి. లచ్చన్న, ఎస్. అప్పారావు, వి. కామేశ్వరరావు, కె. సునీల్ కుమార్, ఎస్. సోంబాబు, కె. అంబిక, కె. భవాని, ఎస్. సురేష్, ఎస్. దొన్ను, సిహెచ్. వన్యపాల్ తో పాటు పెద్ద ఎత్తున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

**హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు**



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహణ



**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్-హెచ్ఐవీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్,రవీంద్ర నేతృత్వంలో ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు,వ్యాప్తి మార్గాలు,నిరోధక చర్యలు గురించి వివరించారు. ఎయిడ్స్ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ,ముందస్తు జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో తెలియాజేశారు. అనంతరం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజల్లో ఆరోగ్య పరిరక్షణ,సురక్షిత జీవనశైలి గురించి సందేశాలు అందించారు.

# రాష్ట్ర వైఎస్ఆర్సీపి కళింగ విభాగం అధ్యక్షులకు శుభాకాంక్షలు



**గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి కళింగ విభాగం అధ్యక్షులు గా నియమితులైన ఆరంగి మురళిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల బొకే అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని నాయకులు కోరారు. 87వ అధ్యక్షులు బొడ్డ గోవింద, 76 వార్డు పరిశీలకుడు ముద్దపు దామోదర్, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, గున్నా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మన్యాన్ని కమ్మేసిన పొగమంచు



**పాడేరు, పతాకం న్యూస్:** వాతావరణంలోని మార్పులతో మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నప్పటికీ పొగమంచు మాత్రం తగ్గడం లేదు. ఏజెన్సీలోఉదయం తొమ్మిది గంటల వరకు దట్టంగా పొగమంచు కమ్మేసింది. దీంతో ఎదురుగా ఉన్న వ్యక్తులు సైతం కన్పించని విధంగా ఉండడంతో వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. అలాగే చలి నుంచి రక్షణ పొందేందుకు మన్యం ప్రజలు చలి మంటలు కాగుతున్నారు. తాజా శీతల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. అలాగే జి.మాడుగులలో 11.4 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా డుంబ్రిగుడలో 12.7, ముంచంగిపుట్టులో 13.0, చింతపల్లిలో 13.3, పెదబయలు, హుకుంపేటలో 13.4, అరకులోయలో 13.5, పాడేరులో 14.0, అనంతగిరిలో 15.7, కొయ్యూరులో 16.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# వరల్డ్ ఎయిడ్స్ డే మీద అవగాహన సదస్సు, ర్యాలీ




**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే మీద అవగాహన సదస్సు, మరియు ర్యాలీ కౌన్సిలర్ నారే వాసు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమం లొ వాసు మాట్లాడుతు వరల్డ్ ఎయిడ్స్ డే 2025 ప్రతి ఏడాది డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హెచ్ ఐ వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్) ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, దీని వలన ప్రభావితమైన వారికి మద్దతు ఇవ్వడం ఈ రోజు లక్ష్యం. హెచ్ ఐ వి ఒక వైరస్. ఇది శరీరం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్) గా మారుతుంది అని అన్నారు. హాస్పిటల్ ప్రాంగణం నుంచి వాల్మీకి బొమ్మవరకు స్లొగన్స్ చెప్పుకుంటు అక్కడ సెంటర్ లో మానవహారం హాస్పిటల్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో డాక్టర్ పి సతీష్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతు ఎవరైనా ఇలాంటి బారిన పడిన వారికీ మన హాస్పిటల్ లొ మందులు ఉచితంగా గవర్నమెంట్ ఇస్తుంది అని, ఇది నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచడం వ్యాదిగ్రస్తులు పట్ల వివక్షణ తగ్గించేలా చర్యలు చేపట్టడం మనందరి బాధ్యత, బాధితులకు అండగా నిలబడడం మానవత్వంతో వారిని ఆదరిద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమం లొ అడ్డతీగల మండల లీగల్ కమిటీ నుంచి పేరా లీగల్ వాలంటీర్ బెలం సత్యనారాయణ, హాస్పిటల్ లింక్ ఎ ఆర్ టి సెంటర్ సునీత, ఆర్ ఎన్ టి సి పి లక్ష్మి,హెడ్ నర్స్, రామకృష్ణ,ఎస్ యన్. సి యు స్టాఫ్, వెంకటలక్ష్మి, రవణ రెడ్డి, రాజేష్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో సోమవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వార్డులో ఉన్న సచివాలయల పరిధిలో అర్హులందరికీ సచివాలయం సిబ్బంది వారిచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఇంటికి పెద్దదిక్కుల ఒకటో తారీకున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తుందనన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాజన్న రాజు, జనసేన వార్డు అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,బొడ్డేటి సత్తిబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ , జనసేన నాయకులు మజ్జి అప్పారావు, శిరసపల్లి అప్పలరాజు,బొడ్డేటి దేముడు, కర్రి కృష్ణ, మాటూరి రాము, దినేష్ విహార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# ప్రధాని సూర్యగర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కొణతాల



**కశింకోట, పతాకం న్యూస్:** ప్రధాన మంత్రి సూర్యగర్ యోజన పథకం ను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొణతాల అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం బయ్యవరం గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకం పై ఆఖరి రోజు సందర్భంగా గృహ వినియోగదారుల సదస్సు మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గ్రామ ప్రజలు, ఉన్నతాదికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా బయ్యవరం గ్రామం ఎంపికైన సందర్భంగా ఇంటికి సోలార్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్న తరుణంలో ఈ గ్రామం నుంచి ప్రజలు సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అధికారులతో, బ్యాంకింగ్ వారితో మాట్లాడి రుణ సదుపాయం ఏర్పాటు చేసి త్వరితగతిన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు, కూటమి నాయకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు, డిఆర్డిఏ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, బ్యాంకర్స్, వెండర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని కిల్లోగూడ గ్రామంలో ఎన్జీవో సంజీవని చే నిర్వహిస్తున్న చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, చాలా ఉపయోగాలు ఉన్నాయని, చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారుచేసి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు బీపీ షుగర్ లాంటి వ్యాధులతో బాధపడుతున్నారని, బయట లభ్యమయ్యే ఆహార అలవాట్లకు బానిసలు కాకుండా చిరుధాన్యాలచే తయారు చేస్తున్న వంటకాలు అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పర్యాటకులకు సాధారణ ఆహారం కాకుండా ఏజెన్సీ వంటకాలు రుచి చూపించాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలచే తయారు చేస్తున్న పలహారశాలను కూడా ప్రారంభించారు. అనంతరం కిల్లోగూడ గ్రామంలో మంజూరైన హోమ్ స్టేస్ నీ పరిశీలించారు. అక్కడ నుంచి అనంతరం బలయాగూడ గ్రామంలో విడివికే సెంటర్ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు, నిర్వకులకు అభివృద్ధి పరంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి ఎస్ నంద్, సంజీవని ఎన్జీవో సీఈవో దేవుళ్ళు, వాసన్ ఎన్జీవో సన్యాసిరావు, డిపిఎం ఏపీ సిఎన్ఎఫ్ భాస్కర్ రావు, డుంబ్రిగూడ ఎంపీడీవో, డుంబ్రిగూడ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ సహాయంతో నర్సీపట్నం రూరల్ పోలీసుల విస్తృత నిఘా



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవతమ్మ, రూరల్ ఎస్సై రాజారావు సిబ్బందితో కలిసి పేకాట, కాయిన్ గేమ్స్, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై విస్తృత నిఘా నిర్వహించారు. అమలాపురం, ఎరకన్నపాలెం, కసిరెడ్డిపాలెం, వేములపూడి, పాములవాక చివర తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో నిఘా పెట్టి ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారా అన్నది పరిశీలించారు. ఈ సందర్భంగా అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, బహిరంగ మద్యపానం, కాయిన్ గేమ్స్ వంటి చర్యలు ఎక్కడైనా జరుగుతున్నట్లు గుర్తించిన పక్షంలో డ్రోన్ ఫుటేజ్ ఆధారంగా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రత కోసం ఇటువంటి నిఘా చర్యలను కొనసాగిస్తామని రూరల్ పోలీసులు వెల్లడించారు.

# పొద్దుతిరుగుడు పూల తోటలతో రైతులకు ఉపాధి



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని చాపరాయి జలపాతం వెళ్ళే ముందు నారింజ వలస గ్రామ సమీపంలోని పొద్దుతిరుగుడు పూల తోటల వద్ద పర్యాటకుల సందడి కనిపిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు, స్థానిక గిరిజనులు పెంచిన పసుపు రంగు పొద్దుతిరుగుడు పువ్వుల అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలు తీస్తూ మునిగిపోతున్నారు. ఈ అలరారు పూల తోటలు పర్యాటకులను ఆకర్షిస్తూ, రైతులకు అదనపు ఆదాయ మార్గాన్ని అందిస్తున్నాయి. ప్రతి సందర్శకుడు నుంచి రూ.20 నుంచి రూ.30 వరకు రైతులు వసూలు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు.

## రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దుష్ప్రచారం




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** భారత రాజ్యాంగం పట్ల బిజెపి, ఆర్ఎస్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నారు. ప్రాథమిక విద్యలోనే పాఠ్య పుస్తకాల్లో రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖలోని అంబేద్కర్ భవన్‌లో 'భారతదేశ రాజకీయాలు – రాజ్యాంగ నైతికత, అంబేద్కర్ ఆలోచనలు' అనే అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో రాజ్యాంగాన్ని పాఠంగా చేర్చాలన్న విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. యువత ప్రధానంగా రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల వాస్తవాలను గ్రహించాలన్నారు. రాజ్యాంగం మతానికి వ్యతిరేకమని చెప్పి, ఆ విషయాన్ని ప్రజల్లోకెక్కించి రాజ్యాంగంపై హిందూ మతోన్మాద శక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయని వివరించారు. రాజ్యాంగంలోని సెక్యులర్ అనే పదాన్ని తొలగించేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, రచయిత పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసి రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అదిప్పుడు ప్రమాదంలో పడిందని, దాని పరిరక్షణకు కార్యాచరణతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై సభలు, సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేసి చైతన్యం కలిగించాల్సిన అవసరముందన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని తెలిపారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బద్దు కల్యాణ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎంఎంఎస్ ప్రధాన కార్యదర్శి జెవి.ప్రభాకర్, ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, ఎయు న్యాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కె.పల్లవి, డాక్టర్ అర్జున, గార సత్యనారాయణ, టి.చిరంజీవి పాల్గన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించిన మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల




**కొయ్యూరు, పతాకం న్యూస్:** కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విభాగం,జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం వ్యాసరచన,రంగోలి,పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ బహుమతులు అందజేశారు.అనంతరం కళాశాల నుండి మర్రిపాలెం గ్రామ ప్రధాన కూడలి వరకు విద్యార్థినులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో భాగంగా విద్యార్థినులు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే స్కిట్‌ను ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదు,ఇది అంటించుకునే వ్యాధి. సమాజంఈఈలో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి విద్యార్థిని ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కే.టి. మహాలక్ష్మి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి.కృష్ణ,పి.మంగమ్మ, అధ్యాపకులు బి. కుమారి, శ్రీవిద్య,పుష్ప,డాక్టర్ శ్రీనివాసరావు,శేఖర్,సౌమిత్రి,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యం: శ్రావణ్ కుమార్



**అనంతగిరి, పతాకం న్యూస్:**రాబోయే స్థానిక ఎన్నికలలో తెదేపా గెలుపే లక్ష్యమని జిసిసి చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ ఇన్ చార్జి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు . సోమవారం కొండిబ పంచాయితీ దమ్ముకు గ్రామంలో మండల తెదేపా అత్యవసర సమావేశం పార్టీ అధ్యక్షులు సువ్వేరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మరో రెండు మూడు నెలల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆ ఎన్నికలలో మండలంలోని ఉన్న 24 పంచాయితీలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు టిడిపి గెలిచే విధంగా కార్యకర్తల పని చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రతి గడపగడపకు కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సలహా సూచనలు చేశారు. అంతే కాకుండా మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అప్పుడే ప్రజల బలం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పున్నమ్మ, మండల భాజీ అధ్యక్ష కార్యదర్శులు బుజ్జిబాబు, ఆనంద్, పంచాయతీ అధ్యక్షులు శ్యామ్, నగేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు .

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ,మానవహారం ప్రదర్శన




**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.సిబ్బంది ఫ్లెక్సీలను,ప్లకార్డ్ లను చూపుతూ ఆసుపత్రినుండి బయలుదేరి జాతీయ రహదారి పై బయలుదేరి ఎయిడ్స్ అంటువ్యాధి కాదు–అంటించుకునే వ్యాధి,

ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పిద్దాం–ప్రాణాలను కాపాడదాం,వ్యాధిని ద్వేషించండి–రోగిని కాదు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రధాన కూడలిలో మానవహారం ప్రదర్శించి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పావని ఆధ్వర్యంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ సమక్షంలో సిబ్బంది,పాఠశాల విద్యార్థినీవిద్యార్థుల సహాయంతో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి తదుపరి మానవహారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి సిబ్బంది సి.హెచ్.ఓ. పద్మావతి, హెచ్.వి.లక్ష్మమ్మ రమాబాయి సూపర్వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్స్ అధికారి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ గఫూర్, గుడాల శ్రీనివాస్, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## సిమ్ కార్డులతో జరభద్రం - మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

- సిమ్‌ల మాయతో బురిడీ కొట్టిస్తున్న సైబర్ కేటుగాళ్లు
- ఉపయోగించని నంబర్లతో పలు మోసాలకు పాల్పడుతున్న వైనం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** నిత్య జీవితంలో పలు అవసరాలు సిమ్‌తో ముడిపడి ఉన్నాయి. బ్యాంకు లావాదేవీలు, సంక్షిప్త సందేశాలు మొబైల్ నంబర్లకే వస్తున్నాయి. ఆధార్‌కూ ఫోన్ నంబరు అనుసంధానం చేస్తున్నారు. నమోదైన మొబైల్ నంబరు నుంచి డయల్ చేసి ఫోన్ ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించవచ్చు. ప్రజల అన్ని అవసరాలకు అక్కరకొస్తున్న సిమ్‌కు సంబంధించి పలు మోసాలు ఇటీవల వెలుగులోకి వస్తున్నాయి. సిమ్ స్వాప్ ద్వారా ఇతరుల సిమ్‌లోని వివరాలను మోసగాళ్లు కొత్త కార్డులోకి బదిలీ చేస్తున్నారు. సిమ్‌పై 15 అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. ఇది తెలుసుకుని సైబర్ మోసగాళ్లు ఖాతాల నుంచి డబ్బు స్వాహా చేస్తున్నారు. దీనికితోడు తాము ఫలానా నెట్‌వర్క్ నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకుంటారు. 15 అంకెల విశిష్ట సంఖ్య పంపిస్తున్నానని నమ్మబలికి, దానిని కంపెనీకి ఎస్ఎంఎస్ చేయాలని సూచిస్తారు. వారు చెప్పినట్టు చేస్తే మాత్రం మన సిమ్ నుంచి వివరాలు మరో దానికి బదిలీ అవుతాయి. ఇక మన సిమ్ పని చేయడం ఆగిపోతుంది. ఓటీపీ వివరాలు మోసగాళ్ల సిమ్‌కు వెళ్తాయి. సిమ్ కార్డు పోయిందని మోసగాళ్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తారు. ఆ ఫిర్యాదు కాపీ ఆధారంగా నెట్‌వర్క్ ఆపరేటర్ వద్దకు వెళ్లి కొత్త సిమ్ కోసం దరఖాస్తు చేస్తారు. ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాలు నకిలీవి సమర్పిస్తారు. ఫొటోను మార్చేస్తారు. వీటిని సమగ్ర పరిశీలన చేసి మన సిమ్ బ్లాక్ చేసి మోసగాడికి కొత్త సిమ్ ఇస్తారు. ఇదే విధానాన్ని అనుసరించి విజయవాడకు చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.50,000, ఆయన భార్యకు చెందిన ఖాతాల నుంచి రూ.18.60లక్షలు కొట్టేశారు.

మన పేరున ఉన్నటువంటి పలు సిమ్‌కార్డులను సైబర్ మోసగాళ్లు తీసుకుంటున్నారు. వీటి ఆధారంగా నేరాలకు పాల్పడితే, ఎవరి పేరున సిమ్ కార్డు ఉందో వారు కేసుల్లో ఇరుక్కునే ప్రమాదం ఉంది. అందుకే మన పేరున ఎన్ని సిమ్‌కార్డులు ఉన్నాయో ముందుగా తెలుసుకుని, వాటిని బ్లాక్ చేయించాలి. ఇందుకు సంబంధించిన అన్ని సందేహాలపై కేంద్ర కమ్యునికేషన్ల మంత్రిత్వ శాఖ వారు ప్రత్యేకంగా రూపొందించినటువంటి https://tafcop.sancharsaathi.gov.in/ telecomUser/ వెబ్‌సైట్‌లోనికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని అందులో తెలుసుకోవాలి.

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం




**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అంటూ స్థానిక వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధి కారులు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వద్ద వైద్యాధికారు లు, వైద్య సిబ్బంది, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ర్యాలీ, మానవ హారం నిర్వహించి ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం అంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ వాసవి, డాక్టర్ లావణ్య, డాక్టర్ చందన డాక్టర్ సరోజినీ, వైద్య సిబ్బంది,గోవింద్, ఆర్ వి నగర్ పి హెచ్ సి ఎం పి హెచ్ ఈ ఓ జాన్సన్, టి బి సూపర్ వైజర్ అశోక్, ఎస్ టి ఎల్ ఎస్ ఏ వి ఏ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సత్యా రావు వరలక్ష్మి, తో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎయిడ్స్ కౌన్సిలర్ కామేశ్వరరావు ,ఎయిడ్స్ మహమ్మా రిని తరిమి కొడదాం అంటూ మహమ్మారి నిర్మూలనలో భాగస్వామ్యం అవుతూ, నిర్మూలన లో తమ వంతు కృషి చేస్తా మని,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు.

## 66వ వార్డులో పింఛన్లు పంపిణీ



**గాజువాక, పతాకం న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 66 వార్డులో ఉదయాన్నే 6:30 నిమిషాలకు సచివాలయ సిబ్బందితోపాటు 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పంపిణీ చేశారు. కైలాష్ నగర్, అజిమబాద్, ఇందిరా కాలనీ, సీతారాం నగర్, శివాజీ నగర్ ప్రాంతాల్లో పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవ్వ తాతయ్యలకు ఒక పెద్ద కొడుకు లా, ఒక అన్నయ్య లా ఆదుకోవాలని ఉద్దేశంతో పెన్షన్ నగదును పెంచి పేదలకు ఆసరాగా ఉన్నారన్నారు. తెల్లవారుజామునే 6:00 కల్లా సిబ్బందికి ప్రతి ఇంటికి పంపించి పంపిణీ చేయడంతో లబ్ధిదారులందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో గాజువాక ప్రాంతం సంక్షేమంలో, అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని ప్రతి ఒక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తున్న గాజువాక ముద్దుబిడ్డ పల్లా శ్రీనివాస్ కి ప్రతి ఒక్క లబ్ధిదారుడు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, 66 వార్డు మైనార్టీ నాయకులు బూతు ఇంచార్జ్ అన్సర్ వల్లి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లి సాదు రావు, మిశ్రా, పద్మ, లక్ష్మీ, చిత్తా తారకేశ్వరరావు మరియు కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం లమ్మసింగి పంచాయితీ బంతి బాయిలు గ్రామంలో సోమవారం చేపట్టారు. కూటమి నాయకులు గ్రామకమిటి అధ్యక్షులు బోనంగి సోమలింగం పాడల్, చింతపల్లి మండల ఐటి డిపి ఇంచార్జ్ వరికోటి మహేంద్ర, జనసేన చిన్ని రాజుబాబు సచివాలయం సిబ్బంది చంద్రకళ తొ కలిసి లబ్ధిదారులకు 4000/- రూపాయల పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నూతనంగా అన్నవరం లైన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా రవితేజ ఏకగ్రీవ ఎన్నిక




**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో ఆటో కార్మికుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆటో కార్మికులు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు, ఆటో యూనియన్ లో ఉన్న లోటుపాట్లు విస్తారంగా చర్చించారు. మండలంలో ఉన్న ఆటో కార్మికులందరూ ఐక్యత కలిగి ముందుకు వెళుతూ సమస్యలు పరిష్కరించుకోవాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆరు పంచాయతీల నూతన ఆటో యూనియన్ అన్నవరం లైను ప్రెసిడెంట్ గా చల్లంగి రవితేజను ఎన్నుకోగా మిగతా కార్మికులు సభ్యులుగా ఉన్నారు. సంఘం అధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ ఆరు పంచాయతీల ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకున్నందుకు నాతోటి ఆటో కార్మికులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పై నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## తప్పిన దిత్వా తుపాను ముప్పు



**గుంటూరు, పతాకం న్యూస్:** జిల్లాకు దిత్వా తుపాను ముప్పు తప్పింది. తుపాను బలహీనపడి వాయుగుండగా మారడంతో క్రమంగా ముప్పుతప్పినట్టేనని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలకు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. తుపాను ప్రభావంతో ఆదివారం పలు చోట్ల జల్లులు పడ్డాయి. డెల్టాలో ఒక మోస్తరుగా వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో జల్లులు పడగా ఆకాశం మేఘావృతమైంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తుపాను ప్రభావంతో చలిగాలులు కొనగుతున్నాయి. మరో వైపు గాలులకు వరి పైరు నేలవాలిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి కోత కోసిన రైతులు తమ పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని బస్తాలకు ఎత్తి కొంత మంది ఇళ్లకు చేరుస్తుండగా మరికొంత మంది స్థలాభావంతో అయినకాడికి అమ్ముకుంటున్నారు. కోత కోసిన ధాన్యంను నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అవకాశంగా చేసుకుని వ్యాపారులు ధాన్యం ధరను బాగా తగ్గించారు. ఆదివారం డెల్టాలో జల్లులు ప్రారంభం కావడంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని అదరాబాదరాగా బస్తాల్లోకి ఎత్తి అమ్ముకున్నారు. 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధరప్రకారం రూ.1792 దక్కాల్సి ఉండగా బస్తా కేవలం రూ.1300కు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేశారని రైతులు తెలిపారు. మరోవైపు వర్షం నుంచి బయటపడేందుకు ధాన్యం నిల్వ చేసుకునేందుకు టార్పాలిన్ పట్టాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1,62,883 ఎకరాల్లో వరి సాగు చేశారు. పల్నాడులో లక్ష ఎకరాల్లో వరి సాగైంది. తెనాలి, కొల్లిపర, పొన్నూరు, దుగ్గిరాల మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చేబ్రోలు, కాకుమాను, వట్టిచెరుకూరు, తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ మండలాల్లో కోతలు నాలుగు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు. వరికోతలను యంత్రాల ద్వారా చేసి వెంటనే నూర్పిడి చేయడం వల్ల తేమ శాతం అధికంగా ఉంటోంది. దీంతో ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మిషన్ల ద్వారా కోతలకు కూడా అధికంగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. కల్లాల్లో ఆరబోసుకున్న వారు కంటిపై కునుకులేకుండా కాపాలా ఉండాల్సి వస్తోంది.

## 14న స్త్రీశక్తి పథకంపై రాష్ట్ర సదస్సు



**గుంటూరు, పతాకం న్యూస్:** స్త్రీ శక్తి పథకంలోని సమస్యల పరిష్కారం కోసం 14న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ జనరల్‌బాడీ సమావేశం ఎంవిఎస్ రామకృష్ణ అధ్యక్షతన పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం జయప్రదంగా అమలు జరగటం వల్ల ఆర్టీసీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, ఆర్టీసీకి ఆక్యుపెన్సీ రేషియో గణనీయంగా పెరిగిందని చెప్పారు. అయితే పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యమాత్రం పెరగలేదన్నారు. తగినంత సిబ్బంది లేరని, పథకం అమలులో తీవ్ర ఒత్తిడిలో జరిగిని చిన్న పొరపాట్లకు గుంటూరు జిల్లాలో 9 మంది కండక్టర్లు అక్రమంగా సస్పెన్షన్‌కు గురయ్యారని తెలిపారు. అక్రమ సస్పెన్షన్లు ఆపాలని, బస్సుల సంఖ్య పెంచాలని, నూతన రిక్రూట్‌మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టటం ద్వారా కార్మిక హక్కులు కాపాడుకోవాలని అన్నారు. లేబర్ కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయన్నారు. డిసెంబర్ 30 నుండి జనవరి 4వ తేదీ వరకూ విశాఖపట్టణంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్, రవిశంకర్, మురళీకృష్ణ, మధుసూదనరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన లారీ.. మహిళకు తీవ్రగాయాలు



**శ్రీకాళహస్తి, పతాకం న్యూస్:** తిరుపతి-చెన్నై జాతీయ రహదారి కైలాసపురం సమీపంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి నుంచి తిరుత్తణి వైపు బైక్‌పై వెళ్తున్న దంపతులను బీజీటి కంపెనీకి చెందిన ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. దీంతో బైక్ వెనుక పక్క కుర్చున మహిళ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే అక్కడున్న వారు 108కు సమాచారం అందిచడంతో ఘటన స్థలానికి చేరుకుని మహిళను నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై గందరగోళం






**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా వుంది. ప్రతిపక్ష పాలిత కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు తాజాగా శుక్రవారంనాడు బిజెపి అడ్డాగా భావించే గుజరాత్‌లో కూడా బిఎల్‌ఓల మృతి వార్తలు ప్రజలకు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు వాదనలు వింటున్నప్పటికీ, అదే లోపభూయిష్ట విధానాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ కొనసాగించడం వివాదాస్పదం. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. బీహార్ నుంచి వచ్చిన డేటా ప్రకారం ఈ ప్రక్రియ ఎన్నికల ఫలితాలను పెద్దగా మార్చలేదంటూ కొన్ని విశ్లేషణలు వచ్చినా అనుమానాలు అలాగే వున్నాయి. ఓటర్ల లింగ నిష్పత్తి తీవ్రంగా పడిపోయింది. ఇతర ప్రాంతీయ అంశాల్లో వక్రీకరణలు కూడా ఆందోళన కలిగించే విధంగానే ఉన్నాయి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నప్పటికీ, నిజమైన ఓటర్లు ఇప్పటికీ ఆ ఫారాల కోసం పరుగులు పెడుతున్నారు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం కొనసాగుతోంది. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలు కేవలం కాగితాలపైనే ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలు వెల్లడిస్తున్నాయి.

డాక్టర్ మన్మోహన్ సింగ్ కేసు (1999)లో గౌహతి హైకోర్టు ప్రజాప్రాతినిధ్య చట్టం (1950) లోని నిబంధనలను అన్వయించి విశదపరిచింది. సాధారణ నివాసి అంటే ఆ ప్రదేశంలో నివసించే వ్యక్తిబీ సాధారణంగా ఎవరైనా ఆ వ్యక్తిని అక్కడి నివాసిగా అంగీకరిస్తాడనే భావనగా వివరించింది. ఈ సూత్రాన్ని ప్రాతిపదికగా తీసుకుని, ఇసిఐ అలాగే న్యాయవ్యవస్థ సాధారణంగా అక్కడ నివసిస్తున్న ఏ వయోజనుడినైనా సరైన ఓటర్‌గా పరిగణించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ అవగాహనను తలకిందులు చేస్తోంది. ఇంతకుముందు ఎన్నిసార్లు ఓటు వేసినా దాంతో సంబంధం లేకుండా, ఇప్పుడు ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. రాజ్యం నిర్వహించవలసిన ఈ బాధ్యతను పౌరులపైకి మళ్లించడం వల్ల, ముఖ్యంగా వివాహిత మహిళలు, వలసదారులు బీహార్‌లో మాదిరిగానే పెద్ద ఎత్తున ఓటు రహితులయ్యే ప్రమాదం ఉంది.

"సాధారణ నివాసి" అనే అర్హతను కఠినంగా అర్థం చేసుకోవడం ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీస్తుందని న్యాయస్థానాలు గుర్తిస్తున్నాయి. బీహార్ విచారణల్లో, కోర్టు ఎస్ఐఆర్ అమలు ప్రక్రియపైనే దష్టి పెట్టి, నిజమైన ఓటర్ల రక్షణ బాధ్యతను బిఎల్‌ఓలు, పార్టీల ప్రతినిధులపై ఉంచింది. కానీ ఎన్యూమరేషన్ ఫారం విధానం రాజ్యాంగ ప్రమాణాలకు అనుగుణమా, కాదా అనే ప్రశ్నను పరిశీలించలేదు. అలాగే సవరించిన జాబితాల్లో కొనసాగుతున్న తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించలేదు.

సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్‌తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోకపోవడం విచారకరం. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే ఓటరు జాబితాలను "శుద్ధి" చేయడానికే ప్రాముఖ్యత ఇచ్చే విధానంపైనే మరింత గట్టిగా ముందుకు సాగడంతోనే వివాదాస్పదమైంది. బీహార్ విధానాన్నే 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలుకు పూనుకుంటున్న నేపథ్యంలో, కోర్టు ఇప్పుడు కేవలం విధానపరమైన పర్యవేక్షణను దాటి, ఈ ప్రక్రియ యొక్క రాజ్యాంగ మూలాలను పరిశీలించాలి. అత్యంత ముఖ్యమైనది ఏమిటంటే ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి కాకుండా, ఖచ్చితమైన నమోదు బాధ్యతను మళ్లీ ఇసిఐ పైనే ఉంచే స్పష్టమైన దిశానిర్దేశం చేయడం అవసరం. అంతేగాక వివిధ రాష్ట్రాల్లో గందరగోళానికి కారణమైన ఎస్ఐఆర్‌ను తక్షణం నిలిపివేయాలి.

# పడిపోయిన కొబ్బరి ధరలు.. వ్యాపారుల్లో ఆందోళన



**రాజమహేంద్రవరం, పతాకం న్యూస్:** కొబ్బరి ధరలు నేలనంటాయి. ప్రాంతీయ మార్కెట్లో బాగా దిగజారాయి. గతంలో పోలిస్తే వెయ్యి కాయలకు రూ.5 వేల నుంచి రూ.7 వేల మేర ధర పతనమైంది. కార్తీక మాసం ప్రారంభానికి ముందు వెయ్యి కొబ్బరి నీటి కాయల ధర రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించడం లేదు. కొబ్బరిలో చిన్నకాయ (బోరాలు) గతంలో రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.17 వేలకు పడిపోయింది. పాత ముక్కుడు కాయలకు రూ.20 వేలు ధర లభించేది. ప్రస్తుతం రూ.15 వేలకు పడిపోయింది. కురిడీ కాయల ధరలూ తగ్గుముఖం పట్టాయి. పాత కాయల్లో గండేరా రకం వెయ్యి పెద్ద కాయలకు గతంలో రూ.30 వేల లభించేది. ప్రస్తుతం రూ.26 వేలకు పడిపోయింది. గటగట చిన్నకాయల ధర రూ.28 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.24 వేలకు పడిపోయింది. కొత్త కాయల్లో గండేరా రూ.29 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.25 వేలకు పడిపోయింది. శీతాకాలం ప్రారంభమైన తరుణంలో ఉత్తరాది రాష్ట్రాల్లో పండగల సమయం ముగియడంతో కాయల వినియోగం తగ్గిందని, ఆయా రాష్ట్రాలకు ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో ధరలు క్షీణించాయని వ్యాపారులు అంటున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పలు ఉత్తరాది రాష్ట్రాలకు ఈ సీజన్లో రోజుకు 70 నుంచి 90 లారీల వరకూ ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం 35 నుంచి 40 లారీలకు మించి వెళ్లడం లేదని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. జులై నుంచి ఆగస్టు మధ్యలో తమిళనాడు, కేరళలో కొబ్బరి దిగుబడి ఆశాజనకంగా లేదు. దీంతో, ఆంధ్ర కొబ్బరిని ఉత్తరాది రాష్ట్రాల వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేశారు. దీంతో, ధరలు, ఎగుమతులు పెరిగాయి. ప్రస్తుతం కేరళ, తమిళనాడులో దిగుబడి పెరగడంతో ఆంధ్ర కొబ్బరికి డిమాండ్ తగ్గింది. దీంతోపాటు అక్కడి రైతులు కొబ్బరి ధరను తగ్గించి ఎగుమతి చేస్తున్నారు. ఆంధ్ర కాయలతో పోల్చితే కేరళ, తమిళనాడు కొబ్బరి కాయలు 40 శాతం వరకూ పెద్దగా ఉండడంతో వ్యాపారులు వాటివైపే మొగ్గుచూపుతున్నారు. దీంతో, జిల్లా నుంచి ఎగుమతులు పడిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు కొబ్బరికాయల ఎగుమతులు నామమాత్రంగా ఉన్నాయని వ్యాపారులు చెప్తున్నారు.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఏ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ సేవా పథకం సేవలు అనన్య సామాన్యం

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం లోని జాలాది పేటలో ఎ ఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) విద్యార్థులు వారం రోజుల సేవా కార్యక్రమాలు ప్రిన్సిపాల్ డాక్టర్ కాసు అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండిన పంటలను ఆహారంగా తీసుకుందాం అన్నారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం ఎలా అనేది వివరించారు. పర్యావరణ హితంగా జీవించుదాం అని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ ఏమి చేయాలో వివరించారు.ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ వి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరగాలంటే ఏమి చేయాలో టిప్స్ నేర్పించి ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా, సునాయాసంగా ఏ విధంగా చదువుకోవాలి, ఎంత పెద్ద అంశం అయినా ఏవిధంగా గుర్తుంచుకోవాలి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి సుశీల, సి హెచ్ స్వాతి ల నేతృత్వంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ అందించిన తెలుపు, నలుపు వంగ, టమాటా, బాపట్ల మిర్చి, దేశీయ బంతి నారు పంపిణీ చేశారు. ఎయిడ్స్ డే సందర్భంగా వీధుల్లో ఊరేగింపు



నిర్వహించారు. ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ హెచ్ ఆర్ డి ఐ. కృష్ణ కుమారి పాల్గొన్నారు.

# ఆస్తమా పేషెంట్స్‌కు అలర్ట్?

## చలికాలంలో ఈ జాగ్రత్తలు సూచిస్తున్న నిపుణులు!

దీర్ఘకాలిక శ్వాస సంబంధ రుగ్మతల్లో ఆస్తమా ఒకటి. దీన్నే ఉబ్బసం అని కూడా పిలుస్తారు. ఇది ఒకసారి వచ్చిందంటే లైఫ్ లాంగ్ కొనసాగుతుంది. ఈ వ్యాధి వల్ల కొన్ని సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, నిద్రలో అంతరాయం లాంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. మిగతా కాలాలతో పోల్చినపుడు వింటర్?లో ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోవడంతో వాతావరణం చాలా చల్లగా మారిపోతుంది. దీంతో ఆస్తమా ఉద్ధృతం అవుతుంది. ఫలితంగా ఊపిరి సరిగా అందక ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. ఈ క్రమంలో చలికాలంలో ఆస్తమా పేషెంట్స్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! చలికాలంలో ఆస్తమా పేషెంట్స్ అప్రమత్తంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఉబ్బసం, ఆయాసం, సైనస్ సమస్యలతో సతమతమవుతున్నవారూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా దోమలు విస్తరించి జ్వరంతోపాటు జలుబు, తలనొప్పి లాంటి జబ్బులకు కారణమవుతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైఫాయిడ్, మలేరియా లాంటి వ్యాధులు సంక్రమించే ఆస్కారముందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. చల్లని గాలి లేదా వాయు కాలుష్యం వంటి పర్యావరణ ఎక్స్‌పోజర్‌లు ఆస్తమా లక్షణాలను లేదా తీవ్రతరం చేయడానికి కారణమవుతాయని అధ్యయనం పేర్కొంది. చాలామంది తెల్లవారుజామునే నిద్రలేస్తుంటారు. ఆస్తమా, ఆయాసం లాంటి సమస్యలున్నవారు ఎట్టి పరిస్థితుల్లోనూ అలా నిద్రలేవకూడదంటున్నారు నిపుణులు. ఒకవేళ నిద్రలేచినా బయటికి రావొద్దని చెబుతున్నారు.



అలాగే, చలిని తట్టుకునే సాధనాలను శరీరానికి ఉపయోగించాలని పేర్కొంటున్నారు. తల, చెవులకు గాలి తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు.

ఆస్తమా ఒకరికి ఉన్నట్లు మరొకరి ఉండదు. వ్యక్తులను బట్టి మారుతూ ఉంటుంది. ఆహార విషయంలో కూడా శరీర తత్వాన్ని బట్టి మారుతూ ఉంటుంది. ముఖ్యంగా, చల్లగా, పుల్లగా, స్వీట్స్ లాంటి పదార్థాలు అనేవి ఎక్కువ మందికి పడటం లేదు. ఎవరికైతే, తీసుకున్న ఆహారం పదార్థాల వల్ల ఆస్తమా సింటమ్స్ ఎక్కువైతే, అలాంటి వారు వాటికి దూరంగా ఉండాలి. మెడిసన్ తగిన మోతాదులో ఎలా తీసుకుంటామో, అలాగే సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యం -డా. వి.వి రమణ ప్రసాద్, పల్మనాలజిస్ట్

ఇన్‌హేలర్ వాడేవారు తప్పకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆయాసం తీవ్రతను బట్టి వినియోగించాలంటున్నారు నిపుణులు. సాధ్యమైనంత వరకు ఉదయం ఎండ కాసే వరకు బయటికి రాకుండా ఉండాలని చెబుతున్నారు. సాయంత్రం కాగానే గదిలోకి వెళ్లటం మంచిదని సూచిస్తున్నారు. అలాగే, గోరువెచ్చని నీటిని తాగేందుకు ప్రయత్నించాలని సిఫార్సు చేస్తున్నారు. బ్రీతింగ్ ఎక్సర్సైజ్‌లు చేయడం ద్వారా శ్వాసకోశ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, నిర్లక్ష్యం చేయొద్దని చెబుతున్నారు.

ఆస్తమాకు ఇది వరకే మందులు వాడుతున్నట్లతే, చలికాలంలో కూడా రెగ్యులర్‌గా వాడుతూ ఉండాలి. మధ్యలో ఆపేద్దాం, తగ్గిపోయిందని మందులు మానేయవద్దు. బయటకి వెళ్లినప్పుడు చెవులకు, ముక్కుకు చల్లగాలి తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రిపూట చిన్నపిల్లలకు డబుల్ లేయర్ దుస్తులు వేయాలి -డా. తపశ్వి కృష్ణ, పల్మనాలజిస్ట్. చలికాలంలో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. ఇవి ఆస్తమాను మరింత తీవ్రతరం చేస్తాయంటున్నారు నిపుణులు. వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి, జలుబు లేదా ఫ్లూ ఉన్నవారికి దూరంగా ఉండాలని, క్రిములను దూరంగా ఉంచడానికి తరచుగా చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని అధ్యయనం పేర్కొంది. చాలామంది ఉదయం లేవగానే టీ లేదా కాఫీలను తాగుతుంటారు. వీటిలో కెఫిన్ స్థాయి అధికంగా ఉండటం వల్ల నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుందని నిపుణులు అంటున్నారు. దీని వల్ల హృదయ స్పందన రేటు వేగంగా మారిపోవచ్చు, దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి కెఫిన్ అనేది మరింత తీవ్రతరం చేయవచ్చని చెబుతున్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పొగ, దుమ్ము, ధూళి వంటి కాలుష్యాలకు దూరంగా ఉండాలి.

శీతల పానీయాలు, ధూమపానం వాటికి దూరంగా ఉండాలి. బయటకు వెళ్లే సమయంలో చల్లగాలికి మాస్కును ధరించాలి.

ప్రాసెస్ చేసిన పదార్థాలు, ప్యాకింగ్ చేసిన ఫుడ్స్?కి దూరంగా ఉండాలి.

శ్వాసకోశ సమస్యలు ఎక్కువైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# తెల్ల జుట్టు రాకుండగా ఏలా కాపాడుకోవాలి?



తెల్ల జుట్టు రాకుండా కాపాడే నాలుగే నాలుగు చిట్కాలు, రోజూ పాటిస్తే జుట్టుకు రంగు వేయాల్సిన పనే లేదు. తెల్ల జుట్టు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. శరీరంలోని మెలనిన్ ప్రభావితమైనప్పుడు జుట్టు బూడిద రంగులోకి మారడం ప్రారంభమవుతుంది. మెలనిన్ అనేది ఆరోగ్యకరమైన చర్మం, జుట్టును నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇక, విటమిన్ బి12, ఐరన్ లోపాలు, నిద్ర సమస్యలు, ఒత్తిడి, తరచుగా తలనొప్పి, కంటి చూపు సరిగా లేకపోవడం కూడా జుట్టు తెల్లబడటానికి దోహదం చేస్తాయి. తెల్ల జుట్టు తగ్గేందుకు నాలుగంటే నాలుగు ఫాలో అవ్వాలని డాక్టర్ సౌరభ్ సేథీ చెప్పారు. వృద్ధాప్యంలో జుట్టు నెరవడం సర్వసాధారణం. అయితే, ఈ రోజుల్లో చిన్న వయసులోనే చాలా మంది తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతున్నారు. నిండా ముప్తై ఏళ్లు నిండకముందే తల మొత్తం తెల్ల జుట్టుతో నిండిపోతుంది. అనారోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం లేకపోవడం, రోజువారీ తప్పులు దీనికి కారణమని చెప్పొచ్చు. భారతదేశంలో నిరంతరం మారుతున్న వాతావరణం, కాలుష్యం కూడా తెల్ల జుట్టుకు అతిపెద్ద కారణాల్లో ఒకటి కావచ్చు. ఇక, తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవడానికి చాలా మంది మార్కెట్లో దొరికే కెమికల్ డైలు వాడుతుంటారు. జుట్టుకు పదే పదే రంగు వేస్తుంటారు. ఇవి తాత్కాలికంగా జుట్టుకు రంగు ఇచ్చినప్పటికీ.. ఆ తర్వాత సమస్య మళ్లీ మొదటికొస్తుంది. అంతేకాకుండా జుట్టుకు రసాయన ఉత్పత్తులు వాడటం వల్ల.. భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవచ్చు. జుట్టు బలహీనపడటం, నిర్జీవమైన జుట్టు, జుట్టు రాలడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన డాక్టర్ సౌరభ్ సేథి తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోను పంచుకున్నారు. ఇందులో నాలుగు విషయాలపై శ్రద్ధ పెట్టడం ద్వారా చిన్న వయసులోనే తెల్ల జుట్టు సమస్యను నివారించవచ్చని చెప్పారు. పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం. డాక్టర్ సౌరభ్ సేథీ ప్రకారం.. శరీరం విటమిన్ బి12, ఫోలేట్ లోపం ఉంటే జుట్టు తెల్లబడవచ్చు. ఎందుకంటే ఈ రెండు పోషకాలు మెలనిన్ ఉత్పత్తికి సాయపడతాయి. మెలనిన్ జుట్టుకు నల్ల రంగును ఇస్తుంది. దీంతో, ఇవి రెండు తగ్గితే జుట్టు తెల్లబడుతుంది. అందుకే వీటి లోపాన్ని భర్తీ చేయాలి. విటమిన్ బి12 కోసం చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు (పాలు, పెరుగు, జున్ను వంటివి) మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఇక.. ఫోలేట్ కోసం, ఆకుకూరలు, కాయధాన్యాలు, శనగలు వంటివి తినాలని డాక్టర్ సూచించారు. ఫ్రీ రాడికల్స్ అనేవి శరీరంలోని కణాల్ని దెబ్బతీసే పదార్థాలు. ఇవి జుట్టు కుదుళ్ల ప్రభావితమైనప్పుడు.. మెలనిన్ ఉత్పత్తిని ఆపేస్తాయి. దీంతో, చిన్న వయసులోనే జుట్టు నెరవడం మొదలవుతుంది. ఈ సమస్యను నివారించడానికి బెర్రీలు, గింజలు, డార్క్ చాక్లెట్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాల్ని భాగం చేసుకోండి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి జుట్టు మూలాల్ని బలోపేతం చేయడానికి సాయపడతాయి. అంతేకాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ రోజుల్లో వర్క్ లైఫ్‌స్టైల్ కారణంగా చాలా మంది ఒత్తిడితో బాధపడుతున్నారు. జుట్టు తెల్లబడటానికి ఒత్తిడి కూడా ఒక ప్రధాన కారణం అంటున్నారు డాక్టర్ సేథీ. అధిక ఒత్తిడి శరీరంలో జుట్టు పెరుగుదల, మెలనిన్ ఉత్పత్తిని ప్రభావితం చేసే హార్మోన్లను విడుదల చేస్తుంది.అందుకే ఒత్తిడిని నిర్వహించడం చాలా ముఖ్యం. ఇందుకోసం ప్రతిరోజూ కనీసం 7 నుండి 8 గంటలు నిద్రపోవడానికి ప్రయత్నించండి.

ధ్యానం, యోగా, వ్యాయామం వంటి వాటిని జీవనశైలిలో భాగం చేసుకోండి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సాయపడతాయి. ఈ రోజుల్లో చాలా మంది స్మోకింగ్ అలవాటు ఉంది. ఈ అలవాటు కారణంగా మీ జుట్టు తెల్లబడుతుంది. ధూమపానం శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతుందని, ఇది మెలనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుందని డాక్టర్ సేథి వివరిస్తున్నారు. ఫలితంగా జుట్టు బూడిద రంగులోకి మారి పెళుసుగా మారుతుంది. మీరు నిజంగా జుట్టును నల్లగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ధూమపానం పూర్తిగా మానేయండి.

# 4 నెలల తర్వాత కోనసీమలో
# కొయ్యింగల వేట ప్రారంభం



**కోనసీమ, పతాకం న్యూస్:** సాధారణంగా గోదావరిలో మత్స్యకారులకు జూన్ నుంచి సెప్టెంబరు వరకు వేటాడేందుకు వీలుపడదు. ఈ నాలుగు నెలలు వరదల సీజన్ కావడం చేత ఎర్రనీరు ప్రవహిస్తూ సముద్రంలో కలుస్తుంది. ఈ జలాలు ఉన్నంత కాలం వేట కొనసాగించాలంటే సాధ్యపడదు. ఈ సమయంలో పులసలు ఎక్కువగా లభ్యమవుతాయి. గత ఆరేళ్ల నుంచి ఇవి కూడా నామమాత్రంగానే ఉంటున్నాయి. దాంతో మత్స్యకారులు వేట మానేసిన పరిస్థితులు నెలకొన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి పాయలను ఆనుకుని ఉన్న మత్స్యకారులు కొయ్యింగల వేటకు సన్నద్ధమవుతున్నారు. వీటికి సంబంధించిన వలలు సైతం సిద్ధం చేసుకున్నారు. కోనసీమ జిల్లాలో గోదావరి నదీపాయల్లో వేటాడే మత్స్యకారులు సుమారు 10 వేల మంది వరకు ఉన్నారు. గోదావరికి వరదనీరు తగ్గే వరకు దాదాపుగా నాలుగు నెలల పాటు చేపల వేటలేక వీరంతా ఇళ్లకే పరిమితమయ్యారు. ఈ క్రమంలో నవంబరు మొదటి వారం నుంచి నదిలో పూర్తిగా తేటనీరు రావడంతో తిరిగి మత్స్యకారులు కొయ్యంగల వేటలో నిమగ్నమయ్యారు.

రెండు మరపడవలపై 14 మంది మత్స్యకారులు కలిసి సుమారు 300 మీటర్ల పైబడి ఉన్న భారీ వల (అయిలు)ను గోదావరిలోకి వదులుతారు. వల పూర్తిగా నీటిలోకి వెళ్లిన తరువాత పైన ఉన్న తెప్పల ఆధారంగా రెండు వైపుల నుంచి ఇసుక తిన్నె ఉన్న చోటుకు లాగుతారు. దాంట్లో చిక్కిన కొయ్యింగలను పట్టుకుని మార్కెట్‌లో విక్రయిస్తారు. వీటితో పాటు కట్టెపరిగెలు, ఇతర చేపలు లభ్యమవుతాయి. కొందరూ అయితే మోచేతి వలతో వేటాడతారు. భారీ వలతో వేట చేస్తే ఎక్కువ చేపలు పడుతుంటాయి. రెండు మరపడవలు, వల కొనుగోలుకు రూ.7 లక్షల వరకు ఖర్చు అవుతుంది. చేపల వేట విరామ సమయంలో సముద్రంలో వేటాడే వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఇదే విధంగా తమను కూడా ఆదుకోవాలని కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి గోదావరి నదీపాయలపై ఆధారపడి వేట సాగించే సుమారు 8,000 కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

ఇదిలా ఉండగా కొన్నేళ్ల కిందట మత్స్యకారులు సంప్రదాయ వలలతో సముద్ర అలల్లోకి వెళ్లి చేపల వేట సాగిస్తే జీవనోపాధికి సరిపడా ఆదాయం వచ్చేది. రానురాను చేపల లభ్యత తగ్గిపోవడంతో మత్స్యకారులకు రోజువారీ కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. దీంతో మత్స్యకారులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పరిస్థితుల దృష్ట్యా కొందరూ వేరే దారి లేక ఉపాధి కోసం పంట కాలువల్లో వేటాడుతున్నారు. ఎక్కువ శాతం మంది చేపల వేటను వదిలి వ్యవసాయ పనులు, ఇతర వృత్తుల వైపు మళ్లుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి.

# ఫిలిప్పీన్స్‌లో అవినీతికి వ్యతిరేకంగా నిరసనలు




**మనీలా :** వామపక్షాల నాయకత్వంలో ఫిలిప్పీన్స్‌లో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది భారీ ప్రదర్శన నిర్వహించారు. దేశ రాజధాని మనీలాలో జరిగిన ఈ ర్యాలీలో ప్రభుత్వ. పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి కుంభకోణంలో ప్రమేయం ఉన్న శాసన సభ్యులు, ఉన్నతాధికారులపై త్వరగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ద్వీప సమూహాల దేశమైన ఫిలిప్పీన్స్‌లో వరదలు, తుపాన్‌లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సర్వసాధారణమైతే వీటివల్ల జరిగే నష్టం కన్నా దానికి మించి వాటి పేరుతో జరిగే అవినీతి ప్రజలకు మరింత నష్టం చేస్తుంది. అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. వరదలు, తీవ్రమైన తుపాన్‌ల సహాయక చర్యల పేరుతో నాసిరకం, లోపభూయిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టి కోట్ల రూపాయలను శాసన సభ్యులు, అధికారులు దండుకుంటున్నారని, అనేక ప్రాజెక్టులను ప్రకటించి వాటిలో భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆందోళనకారులు విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ అధ్యక్షులు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మనీలా మహానగరంలో ర్యాలీని అడ్డుకోవడానికి దాదాపు 17 వేలమంది పోలీసులను ప్రభుత్వం మోహరించింది. అడుగడుగునా అనేక ఆటంకాలు సృష్టించినా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశమైన ఫిలిప్పీన్స్‌లో ఈ మధ్య కాలంలో దోపిడీ ఆరోపణలపై ఇద్దరు అధ్యక్షులు పూర్తిగా పదవీచ్యుతులయ్యారు. అయితే దేశంలో జరుగుతున్న ఉద్యమాలపై సైన్యం స్పందించింది. 'ఫిలిప్పీన్స్ సాయుధ దళాలు స్థిరత్వానికి స్తంభంగా, ప్రజాస్వామ్యానికి దృఢమైన సంరక్షకుడిగా ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం' అని సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న రోమన్ కాథలిక్ చర్చిలు జరిగిన అవినీతి వ్యతిరేక నిరసనకు మద్దతు తెలిపాయి. చర్చి మతాధికారులు కూడా నిరసనలో పాల్గన్నారని, చర్చిలకు సంబంధించిన వారు తెల్లటి దుస్తులు ధరించి దాదాపు 5 వేలమంది ప్రదర్శనలో పాల్గన్నారని పోలీసులు తెలిపారు.




# సిక్సుల్లో రోహిత్ శర్మ
# వరల్డ్ రికార్డు
## షాహిద్ అఫ్రిది రికార్డు తెరమరుగు



భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (352) బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలో, పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న రికార్డును 'హిట్‌మ్యాన్' అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో రోహిత్ శర్మ ఈ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అఫ్రిది (351 సిక్సర్లు) రికార్డును సమం చేయడానికి రోహిత్‌కు రెండు సిక్సర్లు అవసరమయ్యాయి. ఆఫ్ స్పిన్నర్ ప్రినిలాన్ సుబ్రాయెన్ బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ షాట్లతో అఫ్రిది రికార్డును సమం చేశాడు. ఆ తర్వాత మార్కో జాన్‌సెన్ బౌలింగ్‌లో తన ఫేవరెట్ పుల్ షాట్‌తో మరో సిక్సర్ బాది ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. 38 ఏళ్ల వయసులోనూ తనదైన శైలిలో బ్యాటింగ్ కొనసాగిస్తూ ఈ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. విశేషమేమిటంటే, అఫ్రిది కంటే దాదాపు 100 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి రోహిత్ ఈ మైలురాయిని చేరుకోవడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఆరంభంలోనే 1 పరుగు వద్ద టోనీ డి జోర్జి క్యాచ్ జారవిడచడంతో రోహిత్‌కు లైఫ్ లభించింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. నిలదొక్కుకున్నాక బౌండరీలతో విరుచుకుపడ్డాడు. రికార్డు సాధించిన తర్వాత దూకుడుగా ఆడుతూ యన్‌సెన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కోహ్లీతో చర్చించినా డీఆర్‌ఎస్ తీసుకోకుండా పెవిలియన్‌కు చేరాడు. మొత్తం 51 బంతులాడిన రోహిత్ 5 ఫోర్లు, 3 సిక్సులతో 57 పరుగులు చేశాడు. ఈ రికార్డుతో క్రిస్ గేల్, ధోనీ, జయసూర్య వంటి దిగ్గజాల సరసన రోహిత్ అగ్రస్థానంలో నిలిచాడు.

# దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో
# టీమిండియా విజయం



రాంచీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 350 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు చివరి వరకు పోరాడినా, భారత బౌలర్ల ధాటికి తలవంచింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. విరాట్ కోహ్లీ అద్భుత శతకంతో పాటు, కుల్దీప్ యాదవ్ కీలక సమయంలో వికెట్లు పడగొట్టి విజయంలో ముఖ్య పాత్ర పోషించారు.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ధాటికి 11 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రియాన్ రికెల్టన్ (0), క్వింటన్ డికాక్ (0) లను హర్షిత్ రాణా పెవిలియన్ చేర్చగా, కెప్టెన్ మార్‌క్రమ్ (7) ను అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేశాడు. ఈ దశలో మాథ్యూ బ్రీట్జ్‌కే (72), టోనీ డి జోర్జి (39) నాలుగో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. దూకుడుగా ఆడుతున్న జోర్జిని కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ (37) వేగంగా ఆడినా, ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. అయితే, మార్కో జాన్సెన్ (70) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 39 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. బ్రీట్జ్‌కేతో కలిసి ఆరో వికెట్‌కు 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను భారత్ నుంచి లాగేసుకునేలా కనిపించాడు. అయితే, ఒకే ఓవర్‌లో జాన్సెన్, బ్రీట్జ్‌కేలను ఔట్ చేసిన కుల్దీప్ యాదవ్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చివర్లో కార్బిన్ బాష్ (67) కూడా అద్భుతంగా పోరాడాడు. సుబ్రాయెన్ (17), నంద్రే బర్గర్ (17)తో కలిసి చిన్నపాటి భాగస్వామ్యాలు నెలకొల్పి విజయానికి చేరువగా తెచ్చాడు. అయితే, ప్రమాదకరంగా పరిణమించిన బాష్ ను ప్రసిద్ధ్ కృష్ణ అవుట్ చేయడంతో దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 332 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టగా, హర్షిత్ రాణా 3, అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు తీశారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్, విరాట్ కోహ్లీ (120 బంతుల్లో 135) అద్భుత శతకంతో కదం తొక్కాడు. రోహిత్ శర్మ (57), కెప్టెన్ కేఎల్ రాహుల్ (60) అర్ధ సెంచరీలతో రాణించారు. చివర్లో రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) మెరుపులు మెరిపించడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోరు చేసింది.

ఇక ఇరు జట్ల మధ్య రెండో వన్డే డిసెంబరు 3న రాయ్ పూర్ లో జరగనుంది.




# డైరెక్టర్ రాజ్‌నిడిమోరును పెళ్లి చేసుకున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత తన అభిమానులకు పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. గత కొంతకాలంగా తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్నారు. ఈ ఉదయం వీరి వివాహం అత్యంత నిరాడంబరంగా, ప్రైవేట్ గా జరిగింది. తమ పెళ్లికి సంబంధించిన తొలి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుని ఈ విషయాన్ని సమంత అధికారికంగా ప్రకటించారు. తమిళనాడులోని కోయంబత్తూర్ సమీపంలో ఉన్న ప్రఖ్యాత ఈశా ఫౌండేషన్‌లోని లింగ భైరవి ఆలయంలో వీరి వివాహ వేడుక జరిగింది. అత్యంత సన్నిహితులు, కొద్దిమంది కుటుంబసభ్యుల సమక్షంలో ఈ వేడుకను పూర్తిచేశారు. అనంతరం సమంత, రాజ్ నిడిమోరు తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో పెళ్లి ఫొటోలను షేర్ చేశారు.

2024 నుంచి వీరిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతున్నప్పటికీ, వారు ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. అయితే, గత కొద్ది నెలలుగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టుల ద్వారా కొన్ని హింట్స్ ఇస్తూ వచ్చారు. ఇప్పుడు పెళ్లి చేసుకుని సస్పెన్స్ కు తెరదించారు. ప్రస్తుతం ఈ నూతన జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు, సినీ ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

5 నుంచి ఓటీటీలోకి వచ్చేస్తున్న

# 'ది గర్ల్ ఫ్రెండ్'



నేషనల్ క్రష్ రష్మిక మంధాన తాజా సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' త్వరలో ఓటీటీలోకి రానుంది. నవంబర్ 7న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందిన విషయం తెలిసిందే. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందిన గర్ల్ ఫ్రెండ్ సినిమాలో రష్మిక ప్రధానపాత్రలో నటించారు. ఈ సినిమాలో భూమా పాత్రలో రష్మిక జీవించారని ప్రేక్షకులు ప్రశంసించారు.

ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీలోకి రానుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ లో డిసెంబర్ 5 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది.




## 25న విడుదల కానున్న

# దండోరా



శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'దండోరా'. ఈ సినిమా నుంచి మ్యూజికల్ ప్రమోషన్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగా తొలి పాట 'పిల్లా' సాంగ్' లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు ఆడియన్స్ నుంచి విశేష స్పందన వస్తోంది. మార్క్ కె రాబిన్ స్వరపరిచిన ఈ మెలోడీని అనురాగ్ కులకర్ణి, ఆదిత్య భవరాజు ఆలపించగా, పూర్ణాచారి సాహిత్యం అందించారు. టీ-సిరీస్ మ్యూజిక్ ద్వారా ఈ పాట విడుదలైంది. ఈ పాట కథలో చాలా కీలకమైన సందర్భంలో వస్తుంది. హీరో ప్రేమను హీరోయిన్ మాటల్లో చెప్పకుండా, పరోక్షంగా అంగీకరించే సున్నితమైన సన్నివేశాన్ని ఈ పాట ద్వారా చూపించారు. మృదువైన జానపద బాణీలో, సంభాషణ రూపంలో సాగే సాహిత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జేడీ మాస్టర్ అందించిన కొరియోగ్రఫీ కూడా పాటలోని భావానికి తగ్గట్టుగా సింపుల్ స్టెప్స్‌తో ఉంది. లిరికల్ వీడియోలో రవికృష్ణ, మణిక చిక్కాల మధ్య కెమిస్ట్రీ సహజంగా పండింది. వారి హావభావాలు, టైమింగ్ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. మురళీకాంత్ దేవసోత్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్ ఆర్. శకమూరి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. డిసెంబర్ 25న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**